# కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

గురువారం 30 నవంబర్ 2023 | 8 పేజీలు




## జిల్లాలో పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం

- కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ యాస్మిన్ బాషా

సూర్య కరీంనగర్ ప్రతినిధి



(వివరాలు 8లో)

# నేడే ఎన్నికలు



- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

సూర్య జగిత్యాల

అభ్యర్థులు, ఓటర్లు, ఆయా పార్టీల అభిమానులు, కార్యకర్తలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తేదీ రానే వచ్చింది. ఈ నెల 30 గురువారంత ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఎన్నికలు నిర్వహించడం కోసం అధికారులు ఏర్పాటు పూర్తి చేశారు. జగిత్యాల నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,31,468 మంది ఉండగా ఇందులో పురుషులు 1,11,720 మహిళలు 1,19,728 ఇతరులు 20 మంది ఉన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు గాను 254 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రిటర్నింగ్ అధికారిగా ఆర్డిఓ నరసింహమూర్తిని (మిగతా 2లో)





## పోలింగ్‌కు సర్వం సిద్ధం

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్
- 3 నియోజకవర్గాల పరిధిలో 838 పోలింగ్ కేంద్రాలు
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంత వాతావర ణంలో నిర్వహించేందుకు అవసర మైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. బుధవారం  కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగుండం అసెంబ్లీ





నియోజకవర్గం ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రానా, మంథని, పెద్దపల్లి ఎన్నికల సాధారణ పరిశీల కులు సి.ఎన్. శ్రీధర లతో కలిసి రామగుం డంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఆవరణలో, మంథ నిలో జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల, పెద్దపల్లిలో ప్రభుత్వ జూనియర్ (మిగతా 2లో)

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి



ఎన్నికలవేళ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలగకుండా తీసుకునే ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా బుధవారం నాడు కరీంనగర్ కమిషనరేట్ లోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి స్వయంగా పరిశీలించారు. దీనిలో భాగంగా మానకొండూరు మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను



స్వయంగా పరిశీలించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద స్థానిక పోలీసులతో పాటు కేంద్ర సాయుధ బలగాలను విధులకై కేటాయించమన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న సిబ్బందికి నిర్వహించవలసిన విధుల పట్ల పలు సూచనలు చేశారు. గతంలో జరిగిన సంఘటనల ఆధారంగా స్థానిక ప్రిసైడింగ్ అధికారులకు, పై పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారని తెలిపారు. పోలింగ్ రోజున ఏదైనా  శాంతి భద్రతల సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేయాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా సహకరించి విధులు నిర్వర్తించాలన్నారు.

# పోలింగ్ కు సర్వం సిద్ధం..

(మొదటి పేజి తరువాయి)

కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమై జేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బ ందికి అప్పజెప్పాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వుపోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ఉన్న 3 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 838 పోలింగ్ కేంద్రాలలో 7 లక్షలకు పైగా ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తప్పనిసరిగా నవంబర్ 30న జరిగే పోలింగ్‌లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన త్రాగునీటి, టాయిలెట్ ఇతర వసతులు కల్పించామని అన్నారు. దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన ర్యాంప్, ట్రై సైకిళ్లు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. జిల్లాలో అధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగా విస్తృతంగా ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని, జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం రిటర్నింగ్ అధికారి జే.అరుణశ్రీ, పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సి.హెచ్. మధుమోహన్, మంథని రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్, మంథని ఆర్డీవో కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారి తూము రవీందర్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ ఓటరు ఎటువైపు....!?

## - నాయకుల్లో ఉత్కంఠ

సూర్య, హుజురాబాద్

ఉమ్మడి జిల్లాలోని 13 నియోజకవర్గాల్లో అత్యంత ప్రతిష్టా త్మకంగా మారిన హుజురాబాద్ శాసనసభ నియోజక వర్గంలో ఓటరు ఎటువైపు అని అంశంపై అన్ని పార్టీల నాయకుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. శాసనసభ సాధారణ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయిన రోజు నుండి పోలింగ్ తేదీ వరకు ప్రతిరోజు హుజురాబాద్ నియోజక వర్గం ఏదో ఒక రకంగా వార్తల్లో ఉంటూ వస్తు ంది. హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గంలో పోటీ చేసే ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ఈ ప్రాంత కురువృద్ధ నాయకులు, కీర్తిశేషులు వొడితల (సింగాపూర్) రాజేశ్వరరావు మను మడు వొడితల ప్రణవ్ బాబుల వల్ల నియోజకవర్గం పేరు ఎప్పుడు హాట్ టాపిక్ గానే ఉంది. హుజురాబాద్ నుండి పోటీ చేసే ఈటల రాజేందర్ సీఎం కేసీఆర్ పై గజ్వేల్ లో పోటీ చేస్తానని చెప్పడం ఒక సంచలనం కాగా, ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్‌గా ఉండి 20 సంవత్సరాలుగా ఏడుసార్లు హుజురాబాద్ ఎమ్మెల్యేగా అయిన ఈటల రాజేందర్‌ను ఢీకొనే వ్యక్తి గా పేరొందిన పాడి కౌశిక్ రెడ్డి మొదట నన్ను గెలిచిన తర్వాతనే సీఎం పేరు ఎత్తాలి అని చెప్పడం, రాష్ట్రంలో ఒక కాంగ్రెస్ గాలివీస్తున్న సమయంలో ఈ ప్రాంతంలో బాగా పేరు ఉన్న సింగపూర్ రాజేశ్వరరావు మనుమడు ప్రణవ్ బాబు ఏకంగా ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సమక్షంలోనే కాంగ్రెస్ పార్టీలో చేరడమే కాకుండా అప్పటి వరకు టికెట్ నాదే అని భావించిన ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బల్మూరి వెంకట్‌ల అంచనాలను కాదని ప్రణవ్ బాబుకు టికెట్





అధిష్టానం కేటాయించింది. బిజెపి నుండి ఈటల రాజేందర్ నామినేషన్ వేసే రోజు ఒక సమావేశం అమిత్ షా మందకృష్ణ మాదిగలతో సమావేశాలు నిర్వహించడం, టిఆర్ఎస్ వారు కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ, కేటీఆర్, హరీష్ రావుల రోడ్ షోలు నిర్వహించడం, కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సభ, శ్రీధర్ బాబు రోడ్ షో లు నిర్వహించి ప్రజల్లో విస్తృత ప్రచారాలు నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజల మద్దతుతో సీఎం కేసీఆర్ మూడోసారి హ్యాట్రిక్స్ సీఎంగా ఎన్నిక కావడం, అభివృద్ధి కోసం కౌశిక్ రెడ్డిని ప్రజలు గెలిపిస్తారని, గులాబీ తమ్ముళ్లు భావిస్తుండగా, రాష్ట్రంలో వీస్తున్న గాలి ప్రకారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రణవ్ బాబు విజయం సాధిస్తారని కాంగ్రెస్ నాయకులు అనుకుంటుండగా, 20 ఏళ్ళ గా ప్రజలకు చేసిన అభివృద్ధి గుర్తుంచుకొని ఈటల రాజేందర్ రెండు చోట్ల విజయం సాధిస్తారని కాషాయ దళాలు అభిప్రాయ పడుతున్నాయి. ఎవరి అంచనాలు ఎలా ఉన్నా ఎవరికి మద్దతు ఓటర్లు ఉన్నారనే విషయం అంతుచిక్కడం లేదని పరిశీలకులు భావిస్తున్నారు. ప్రతి ఏడాది పోలింగ్ శాతం పెరుగుతుండడంతో భారీగా పోలింగ్ జరిగితే ఎవరికి ఎక్కువ లాభం జరుగుతుందనే విషయాలు రాజకీయ నాయకులు చర్చించుకుంటున్నారు. మంగళవారంతో ప్రచారాలు సమాప్తం కావడంతో ఇతర ప్రాంతాల నాయకులు వారి వారి ప్రాంతాలకు వెళ్లిపోవడంతో స్థానిక నాయకులే ఇంటింటికి తిరిగి తమ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఓటరు ఎవరి మొర ఆలకిస్తారో తెలియాలంటే మూడో తేదీ వరకు ఆగాల్సిందే.




# నేడే ఎన్నికలు

(మొదటి పేజి తరువాయి)

నియమించారు. ఎన్నికల విధులు నిర్వహించడానికి 1200 మంది సిబ్బందిని నియమించారు. 178 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు. ఓటర్ స్లిప్ తో పాటు 12 రకాల గుర్తింపు కార్డులో ఏదైనా ఒక గుర్తింపు కార్డుతో ఓటు హక్కు వినియోగించుకోవాలని అధికారులు తెలిపారు. జగిత్యాల నియోజకవర్గం లో ప్రధాన పార్టీల అభ్యర్థులు బిఆర్ఎస్ నుండి సంజయ్ కుమార్, కాంగ్రెస్ నుండి జీవన్ రెడ్డి, బిజెపి నుండి భోగ శ్రావణి బరిలో ఉన్నారు. మరికొద్ది గంటల్లో ఎన్నికలు ప్రారంభం కానుండగా అభ్యర్థులు గెలుపోటములపై భేరీజు వేసుకుంటూ తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తూనే ఫలితాలు తారుమారైతే పరిస్థితి ఏమిటి అని ఆందోళనకు గురవుతున్నారు. ఎన్నికల్లో పోలయ్యే ఓట్ల పర్సంటేజీపై అభ్యర్థుల భవితవ్యం ఆధారపడి ఉంది. ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో ఓటర్లు ఎవరి వైపు మొగ్గు చూపుతారు, విజయం ఎవరిని వరిస్తుందో డిసెంబర్ 3 ఎన్నికల ఫలితాల తేదీ వరకు వేచి చూడాల్సి ఉంది

# గౌడ సమాజానికి బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

## - గౌడ సంఘాల నాయకులు

సూర్య, కరీంనగర్ ప్రతినిధి

మంగళవారం రాత్రి కొత్తపల్లి లో గున్నాల రమేష్ పై బండి సంజయ్ చేసిన దాడిని ఖండిస్తున్నామని.. గౌడ సమాజానికి బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని.. బండి సంజయ్ అభ్యర్థిత్వాన్ని రద్దు చెయ్యాలనీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కార్పొరేటర్ కోటగిరి భూమా గౌడ్, పిల్లి మహేష్ గౌడ్, కలర్ సత్తన్న డిమాండ్ చేశారు. కొత్తపల్లి మున్సిపల్ పరిధిలోని బండి సంజయ్ కుమార్ బీజేపీ అభ్యర్థి ఒక గౌడ ప్రజాప్రతినిధి భర్త అయిన గున్నాల రమేష్ గౌడ్ పై దాడి చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ ఖండించిన గౌడ సంఘాలు,సర్దార్ సర్వాయి పాపన్న సంఘం , గోప, గౌడ యువజన సంఘం ప్రతినిధులతో కలిసి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ , కార్పొరేటర్ కోటగిరి భూమా గౌడ్, పిల్లి మహేష్ గౌడ్ , కలర్ సత్తన్న, జక్కుల మల్లేశం గౌడ్, గొడిషల రమేష్ గౌడ్, కిరణ్ గౌడ్ లతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సామాన్య గౌడ వ్యక్తి పై బండి సంజయ్ చేసిన దాడిని ఖండిస్తున్నాము, ఇలా ఎన్నికల నియమావళి ఉల్లంఘించి అభ్యర్థి ఏ స్వయంగా కార్యకర్తలను రెచ్చగొట్టి దాడి చేయడం హేయమైన చర్య గా భావిస్తున్నాము, బండి సంజయ్ అభ్యర్థిత్వాన్ని రద్దు చెయ్యాలి అని డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. ఎన్నికల నియమావళి నీ గౌరవించి నిరసన కార్యక్రమాలను విరమించుకున్నాము. అందుకే నల్ల రిబ్బన్ లతో నిరసన తెలియ చేస్తూ పత్రికా సమావేశం ఏర్పాటు చేయనైనది అని అన్నారు. బండి సంజయ్ నీ గౌడ వ్యతిరేకిగా భావిస్తున్నాము. గౌడ సమాజం మొత్తానికి విజ్ఞప్తి చేస్తున్నాము.. అందరూ బండి సంజయ్ కి తగిన శాస్తి చెయ్యాలని నమస్కరించి చెప్తున్నాం అని అన్నారు.బీజేపీ పార్టీ నీ కూడా గౌడ వ్యతిరేక పార్టీ గా ఈ సంఘటనతో నిర్ణయం తీసుకున్నాము. అందరూ ఇది గమనించి మన గౌడ సమాజ వ్యతిరేకులు బుద్ది చెప్పాలని కోరుకుంటున్నాము అని అన్నారు.

# సుంకె రవిశంకర్ గెలవాలని వీరాభిమాని గోవులకొండ ముడుపు

సూర్య, చొప్పదండి

చొప్పదండి శాసనసభ్యునిగా సుంకె రవిశంకర్ అత్యధిక మెజారిటీతో మళ్ళీ గెలవాలని బిఆరెస్ సీనియర్ నాయకులు గోవులకొండ శ్రీనివాస్ ధర్మపురి లక్ష్మి నరసింహా స్వామి ఆలయంలో ముడుపు కట్టారు. లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో గంగ స్నానం ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో ముడుపు కట్టినట్లు శ్రీనివాస్ తెలిపారు. 2018 ఎన్నికలలో సైతం రవిశంకర్ ఎమ్మెల్యే గా గెలవాలని ముడుపు కట్టిన విషయం గుర్తు చేసుకున్నారు. లక్ష్మీనరసింహస్వామి కి మొ క్కులు చెల్లించుకుంటే తప్పకుండా నెరవేరుతాయని ఈసారి కూడా చొప్పదండి నియోజకవర్గం ప్రజలు సుంకె రవిశంకర్ కు బ్రహ్మరథం పట్టడం ఖాయమని శ్రీనివాస్ ఆత్మ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

# నిబంధనలకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 30న జరిగే హుజురాబాద్ శాసనసభ ఎన్నికల్లో ఎన్నికల సిబ్బంది ఎన్నికల సంఘం రూపొందించిన నియమ, నిబంధనల ప్రకారమే ఎన్నికలను నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన హుజురాబాద్ నియోజకవర్గం ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో మొత్తం 305 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటి నిర్వహణ కోసం అన్ని రకాల ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్ లో సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించాలని సెక్టార్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు పోలింగ్ సిబ్బందికి, ఉద్యోగులకు ఎలాంటి అసౌకర్యాలు, ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆమె సూచించారు. అవసరమైన చోట్ల అదనపు బలగాలను సైతం ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ సక్రమంగా జరిగే విధంగా అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ కోసం వచ్చిన ఉద్యోగులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని ఆమె అధికారులను కోరారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఆమె పరిశీలించి పలువురిని అడిగి తెలుసుకున్నారు.

ఎన్నికల విధుల కోసం కేటాయించిన ఉద్యోగులు తప్పనిసరిగా విధులు నిర్వహించాలని, కారణం లేకుండా గైర్ హాజరైన వారిపై శాఖా పరమైన చర్యలు రిటర్నింగ్ అధికారి తీసుకోవాలని ఆమె సూచించారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని కిందిస్థాయి అధికారులు రిటర్నింగ్ అధికారికి తెలియజేయాలని, రిటర్నింగ్ అధికారి సైతం జిల్లా కేంద్రానికి సమాచారం అందించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి ఎస్. రాజు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి విజయకుమార్, రాణి, మాస్టర్ ట్రైనర్లు కొండ సత్యం, మాధవరావు, బిక్షపతి పాల్గొన్నారు.









# గౌడ సమాజానికి బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

## - గౌడ సంఘాల నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మంగళవారం రాత్రి కొత్తపల్లి లో గున్నాల రమేష్ పై బండి సంజయ్ చేసిన దాడిని ఖండిస్తున్నామని.. గౌడ సమాజానికి బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని.. బండి సంజయ్ అభ్యర్థిత్వాన్ని రద్దు చెయ్యాలనీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కార్పొరేటర్ కోటగిరి భూమా గౌడ్, పిల్లి మహేష్ గౌడ్, కలర్ సతన్న డిమాండ్ చేశారు. కోతపల్లి మున్సిపల్ పరిధిలోని బండి సంజయ్ కుమార్ బీజేపీ అభ్యర్థి ఒక గౌడ ప్రజాప్రతినిధి భర్త అయిన గున్నాల రమేష్ గౌడ్ పై దాడి చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ ఖండించిన గౌడ సంఘాలు,సర్దార్ సర్వాయి పాపన్న సంఘం , గోపా, గౌడ యువజన సంఘం ప్రతినిధులతో కలిసి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ , కార్పొరేటర్ కోటగిరి భూమా గౌడ్, పిల్లి మహేష్ గౌడ్ , కలర్ సత్తన్న, జక్కుల మల్లేశం గౌడ్, గొడిషల రమేష్ గౌడ్, కిరణ్ గౌడ్ లతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సామాన్య గౌడ వ్యక్తి పై బండి సంజయ్ చేసిన దాడిని కండిస్తున్నాము, ఇలా ఎన్నికల నియమావళి ఉల్లంఘించి అభ్యర్థి ఏ స్వయంగా కార్యకర్తలను రెచ్చగొట్టి దాడి చేయడం హేయమైన చర్య గా భావిస్తున్నాము, బండి సంజయ్ అభ్యర్థిత్వాన్ని రద్దు చెయ్యాలి అని డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. ఎన్నికల నియమావళి నీ గౌరవించి నిరసన కార్యక్రమాలను విరమించుకున్నాము. అందుకే నల్ల రిబ్బన్ లతో నిరసన తెలియ చేస్తూ పత్రికా సమావేశం ఏర్పాటు చేయనైనది అని అన్నారు. బండి సంజయ్ నీ గౌడ వ్యతిరేకిగా భావిస్తున్నాము. గౌడ సమాజం మొత్తానికి విజ్ఞప్తి చేస్తున్నాము.. అందరూ బండి సంజయ్ కి తగిన శాస్తి చెయ్యాలని నమస్కరించి చెప్తున్నాం అని అన్నారు. బీజేపీ పార్టీ నీ కూడా గౌడ వ్యతిరేక పార్టీ గా ఈ సంఘటనతో నిర్ణయం తీసుకున్నాము. అందరూ ఇది గమనించి మన గౌడ సమాజ వ్యతిరేకులు బుద్ధి చెప్పాలని కోరుకుంటున్నాము అని అన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

## - ఎంపీడీవో శ్రీనివాస్

**సూర్య, వీణవంక**

రేపు జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు పాల్గొని వారి వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ వీణవంక మండలంలో 26 గ్రామాలలో మొత్తం 55 పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేశామని అలాగే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒక వినోత్న ఆకారంగా పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. వీణవంక మోడల్ పోలింగ్ బూత్ గా, నర్సింగాపూర్ గ్రామంలో మహిళలకు ప్రత్యేకంగా పోలింగ్ బూత్ ను, అలాగే బేతిగల్ గ్రామంలో గ్రీన్ పోలింగ్ బూత్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు.





# సుంకె రవిశంకర్ గెలవాలని వీరాభిమాని గోవులకొండ ముడుపు

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి శాసనసభ్యునిగా సుంకె రవిశంకర్ అత్యధిక మెజారిటీతో మళ్ళీ గెలవాలని బిఆరెస్ సీనియర్ నాయకులు గోవులకొండ శ్రీనివాస్ ధర్మపురి లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ముడుపు కట్టారు. లక్ష్మినరసింహ స్వామి సన్నిధిలో గంగ స్నానం ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో ముడుపు కట్టినట్లు శ్రీనివాస్ తెలిపారు. 2018 ఎన్నికలలో సైతం రవిశంకర్ ఎమ్మెల్యే గా గెలవాలని ముడుపు కట్టిన విషయం గుర్తు చేసుకున్నారు. లక్ష్మీనరసింహస్వామి కి మొ క్కులు చెల్లించుకుంటే తప్పకుండా నెరవేరుతాయని ఈసారి కూడా చొప్పదండి నియోజకవర్గం ప్రజలు సుంకే రవిశంకర్ కు బ్రహ్మరథం పట్టడం ఖాయమని శ్రీనివాస్ ఆత్మ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.



# శాసనసభ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

## -ఈవీఎంలతో గ్రామాలకు తరలిన సిబ్బంది

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గానికి గురువారం జరగనున్న సాధారణ ఎన్నికల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గంలో మొత్తం 305 పోలింగ్ కేంద్రాలు ఉండగా వాటి నిర్వహణ గాను 305 ప్రిసైడింగ్ ఆఫీసర్లు 305 సహాయ ప్రిసైడింగ్ అధికారులు 610 పోలింగ్ సిబ్బందిని, వీరికి సహాయకంగా ఒక పోలీసును నియమించారు. మొత్తం 1310 మంది సిబ్బందిని నియోజకవర్గంలో విధులు నిర్వహించడానికి కేటాయించగా కొన్ని కేంద్రాల్లో 1200 ఓట్ల కన్నా ఎక్కువ ఉన్న ప్రాంతంలో మరో 30 మంది పోలింగ్ సిబ్బందిని నియమించారు. 30 మంది సెక్టార్ ఆఫీసర్లు, 30 మంది రూట్ ఆఫీసర్లు ఏర్పాటు చేసి ఎన్నికలు సాఫీగా జరగడానికి రిటర్నింగ్ అధికారి చర్యలు తీసుకున్నారు. వీరికి తోడు పోలీస్ సిబ్బంది, సాయుధ బలగాలు, సుమారు 650 మంది విధులు కేటాయించారు. నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట మండలాల్లో 82 సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించారు. వీరి కోసం సుమారు 100 బస్సులను, జీబులు, కార్లను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క రూటుకు ఒక బస్సు చొప్పున ఏర్పాటు చేసి వారిని పోలింగ్ కేంద్రాలకు తరలించారు.



గురువారం పోలింగ్ జరిగే సమయానికి ముందు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలని సూచించారు. నిర్వహణ సమయంలో ఎలాంటి అంతరాయాలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ, అనుకోని సమస్యలు ఎదురైనప్పుడు తప్పనిసరిగా సెక్టార్ ఆఫీసర్ల దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. వీరికి తోడు మాడల్ కోడ్ ఆఫీసర్లు, నోడల్ ఆఫీసర్లు ఎప్పుడు పర్యవేక్షిస్తుంటారని తెలిపారు. హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి బుధవారం మధ్యాహ్నం నుండి పోలింగ్ సిబ్బంది తమకు ఇచ్చిన పోలింగ్ మెటీరియల్ తో, పోలీసులు తో కలిసి వారి కేటాయించిన రూట్ బస్సుల్లో గ్రామాలకు తరలి వెళ్లారు.

# ఎన్నికల నియామావళి ఉల్లంఘనపై నలభై కేసులు నమోదు

## - మూడువేల మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు - ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

ఎన్నికల నియామావళి ఉల్లంఘన కు సంబంధించి ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా 40 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో సుమారు 3000 మంది జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఇతర శాఖల సమన్వయంతో కలిసి పని చేస్తున్నామని జిల్లా ఎస్పి తెలిపారు. తద్వారా జిల్లాలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పిస్తున్నామని, ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై కఠినంగా ఉన్నామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుండి ఇప్పటివరకు జిలాల్లో నమోదైన కేసులకు సంబంధించి దర్యాప్తు త్వరగా పూర్తి చేసి చార్జ్ షీట్ దాఖలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ఎన్నికల నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పి కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.








# మహిళా అగ్రికల్చర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్‌గా గైని రజిని

**సూర్య జగిత్యాల**



తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా అగ్రికల్చర్ కళాశాల,జగిత్యాల వైస్ ప్రిన్సిపల్ గా గైని.రజిని బుధవారం భాద్యతలు స్వీకరించారు.ఇంతకు ముందు ఆమె తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల,నిర్మల్ లో ఇంగ్లీష్ అధ్యాపకురళిగా పని చేసారు. జగిత్యాల జిల్లా లో గల ఈ వ్యవసాయ కళశాల, లో చేరి విద్యార్థినులు ఉన్నస్థాయికి ఎదగాలని సూచించారు.



# ఆదర్శంగా నిలుస్తున్న కల్లూరు పోలింగ్ స్టేషన్

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని కల్లూరు గ్రామంలో ప్రత్యేక ఆకర్షణ నిలుస్తున్న పోలింగ్ స్టేషన్. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రత్యేక శ్రద్ధతో. కొత్తగా ఓటర్ గా ఎంపికైన యువతను అలాగే వివిధ కారణాలతో. పోలింగ్ స్టేషన్ వద్దకి వచ్చి ఓటు వేయని వారికి ఆకర్షించే విధంగా పోలింగ్ స్టేషన్ అన్ని హంగులతో అధికారులు ఏర్పాటు చేశారు. ఓటు యొక్క విలువను ఓటు యొక్క. ప్రాధాన్యతను అందరికీ తెలియజేసే విధంగా మండలంలోని ఆదర్శ. పోలింగ్ స్టేషన్ గా కల్లూరు గ్రామాన్ని ఎంపిక చేయడం పట్ల గ్రామ సర్పంచ్ వనతడుపుల అంజయ్య హర్షం వ్యక్తం చేశారు. ఇలా కొత్త కొత్త. ఏర్పాట్లు చేసి ఓటర్లు ఆకర్షించి. ఓటింగ్ శాతాన్ని పెంచడానికి ఎన్నికల కమిషన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఓటర్లందరినీ 100% ఓట్లు వేయడానికి పోలింగ్ స్టేషన్ కి వారే స్వయంగా వచ్చేలా ఇతరులకు కూడా ఓటు విలువను తెలియజేస్తూ ఓటు వేయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని గ్రామ సర్పంచ్ అభిప్రాయపడ్డారు.

# మోడల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం కుమ్మరి పల్లి, ఉప్పు మడుగు గ్రామంలోని మోడల్ పోలింగ్ స్టేషన్ లను రాయికల్ ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా కేంద్రాలలో పోలింగ్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.



# అక్రమ మద్యం పట్టివేత

## - ఇద్దరిపై కేసు నమోదు

**సూర్య,హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని కుమ్మరివాడలో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించగా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మద్యం లభించడంతో ఇద్దరిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు హుజురాబాద్ ఎక్సైజ్ సీఐ దుర్గా భవాని తెలిపారు. ఎన్నికల తనిఖీల్లో భాగంగా కుమ్మరి వాడలో మోతే రవి, నారాయణ అనే వ్యక్తుల వద్ద 6000 విలువగ ల మందు, బీర్లు లభించాయని, వాటిని సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు.



# అసెంబ్లీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**సూర్య, జమ్మికుంట:**

జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. జమ్మికుంట మండలంలో మొత్తం 41లొకేషన్లలో 77 పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. పట్టణ పరిధిలో 28, గ్రామీణ ప్రాంతాలలో 49 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం నుండి పోలింగ్ సిబ్బందితో పాటు భద్రత బలగాలు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని విధులు ప్రారంభించారు. జమ్మికుంట మండలంలో మొత్తం 61,064 మంది ఓటర్లు ఉండగా ఇందులో 29,997మంది పురుషులు, 31,067 మంది మహిళలున్నారు. ఓటింగ్ సజావుగా సాగడానికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జమ్మికుంట పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, హైస్కూల్, కొత్తపల్లి, మోత్కులగూడెం, ఆబాది జమ్మికుంట ప్రాంతాలలో పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేశారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం సంఘటితంగా పోరాడాలి

## రాయికల్ మండలం జర్నలిస్టుల ఐక్య కార్యాచరణ సమితి ఆవిర్భావం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం జర్నలిస్టుల ఐక్య కార్యాచరణ సమితి ఆవిర్భావం సమావేశం రాయికల్ మండల పరిషత్ ముందు బుధ వారం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ లు భూస మధుసూధన్,ముంజ ధర్మపురి మృతికి సంతాపంగా నివాళలర్పించారు.అనంతరం సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం కలిసికట్టుగా పోరాడాలని,మన హక్కుల కోసం సంఘటితం కావాలని సూచించారు.నిత్యం ప్రజా సంక్షేమం కోసం,ప్రజా సమస్యల కోసం పాటు పడుతూ తమ జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటు పడే నాయకుల కోసం పని చేయాలని తీర్మానించారు.జర్నలిజం అనే వృత్తి కత్తి మీద సాము లాంటిది అని,ప్రతి జర్నలిస్టు వృత్తి ధర్మాన్ని పాటిస్తూ,తన కుటుంబం కోసం,సమాజ శ్రేయస్సు కోసం పాటు పడాలని,జర్నలిస్టుల సేవలు గుర్తించే నాయకులకు తమ మద్దతు ఉంటుందని సభ్యులు తీర్మానించారు.జర్నలిస్టుల సంక్షేమం,అభివృద్ధి కోసం ఐక్యంగా పోరాడాలని సభ్యులు తీర్మానించారు. గల్లీ లీడర్ ని డిల్లీ నాయకుడిగా చేసేది జర్నలిస్ట్ అని,డిల్లీ లీడర్ ను సైతం గల్లీ లో నిలబడకుండా చేసేది కూడా జర్నలిస్టు అని, జర్నలిస్టు ల ఆత్మ గౌరవాన్ని కించపరిస్తే ఎవరిని వదల కూడదని జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు తీర్మానించారు. డిసెంబర్ 2 న రాయికల్ మండలం జర్నలిస్టుల నూతన ఐక్య కార్యాచరణ సమితి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని,జర్నలిస్టులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు ఐక్య కార్యాచరణ సమితి నాయకులు సింగిడి శంకరయ్య, వాసరి రవి, ఎండీ ముజఫర్,మచ్చ శేఖర్, సింగని శ్యామ్ సుందర్,చంద్ర శేఖర్,ముత్యపు రాజు రెడ్డి,కడకుంట్ల జగదీశ్వర్,చింతకుంట సాయికుమార్, గంగాధరి సురేష్, లింబాద్రీ, లక్ష్మణ్,మహేష్,గంగాధర్,రాజు,రంజిత్,రాజేష్, మల్లేష్,శ్రీనివాస్,35 మంది మండల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# రామగుండం కమిషనరేట్ లో ఎన్నికల పోలింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు

**-సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలతో బందోబస్తు**

**-ఎన్నికల విధుల్లో 3,052 మంది పోలీసులు, 16 కంపెనీ ల కేంద్ర బలగాలు, 1150 మంది ఇతర రాష్ట్రాల సిబ్బంది**

**-రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి**

**సూర్య-గోదావరిఖని:**

భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో ఉన్న ఆరు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి సెక్టార్ అధికారులు, పోలీసు రూట్ మొబైల్ అధికారులు, ఆర్మ్డ్ అధికారులతో పోలింగ్ అధికారులను, పోలింగ్ పరికరాలను పోలింగ్ జరిగే ప్రాంతాలకు పటిష్టమైన భద్రతతో తరలించడం జరిగిందని, అదేవిధంగా ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు సైతం చేపట్టినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, మంథని నియోజకవర్గాలకు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను, మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ నియోజక వర్గాలకు సంబంధించిన పోలింగ్ పరికరాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను సందర్శించి ఏసీపీలకు, పోలీస్ అధికారులకు, సిబ్బంది కి పోలింగ్ బందోబస్త్, భద్రత పై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా పరిధిలో 1291 మంది తమ పోలీసు అధికారులు, సిబ్బంది తోపాటు ఆరు కేంద్ర బలగాల కంపెనీలు, 500 మంది మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హోం గార్డ్స్ ఎన్నికల విధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే మంచిర్యాల జిల్లాలో1762 మంది తమ పోలీసు అధికారులు, సిబ్బంది, 10 కేంద్ర బలగాల కంపెనీలు, 650 మంది ఛత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన హోం గార్డ్స్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి వచ్చిన ఒక పోలీస్ టీమ్ ను పోలింగ్ బందోబస్త్ కు వినియోగించుకోవడం జరుగుతుందని చెప్పారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంతమైన వాతావరణం ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఇక్కడి



కమిషనరేట్ కార్యాలయం లో మానిటరింగ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఏక్కడ ఏం జరిగినా క్షణాల్లో సమాచారం అందడమే కాకుండా తక్షణమే అక్కడ పోలీసు సహాయం అందడం జరుగుతుందని చెప్పారు. 16 కేంద్ర బలగాల సిబ్బందికి ఛత్తీస్గడ్, మధ్యప్రదేశ్, జార?ండ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వచ్చిన పోలీసులకు ప్రత్యేక సమావేశం నిర్వహించి పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు వారి యొక్క బాధ్యతలు, విధులపై సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో 48 గంటల పాటు సైలెన్స్ పిరియడ్ లో అన్ని లాడ్జిలు, ఫంక్షన్ హల్ లు, గెస్ట్ హౌస్ లను చెక్ చేసి ఇక్కడ ఓటు హక్కు లేకుండా బయట నుంచి వచ్చిన వ్యక్తులను బయటకు పంపడం జరుగుతుందని, ఆకస్మికంగా వాహన తనిఖీ ల నిర్వహణ ఓటర్లను ప్రభావితం చేసి ప్రజల ను ప్రలోభాలకు గురి చేసి డబ్బులు, వస్తువులు పంచకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పుకొచ్చారు. ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగేలా పోలింగ్ ప్రక్రియ ముగిసేంతవరకు 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లా పరిధిలో 1989 వ్యక్తులను, పెద్దపల్లి జిల్లాలో 2231 వ్యక్తులను బైండోవర్ చేయడం జరిగిందని, మావోయిస్టు ప్రభావిత ప్రాంత పోలింగ్ లోకేషన్లలో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని సిపి తెలిపారు. సరిహద్దు రాష్ట్రాల ప్రాణహిత పరివాహక ప్రాంతాల్లో డ్రోన్ పెట్రోలింగ్ యూనిట్ ఏర్పాటు చేసి నిరంతర నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల ప్రవర్తన నియమావళి, నియమనిబంధనలు ఉల్లంఘించినా, ఎన్నికల ప్రక్రియకు భంగం కలిగించినా, అల్లర్లకు, గొడవలకు పాల్పడినా అట్టి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ రెమా రాజేశ్వరి హెచ్చరించారు.

# ఎల్ఐసి నుండి సరికొత్త సంచలన పాలసీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సరికొత్త సంచలన పాలసీ జీవన్ఉత్సవ్ని ప్రారంభించింది. కరీంనగర్ డివిజనల్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎస్ వి ప్రసాదరావు పాలసీని ప్రారంభించి మాట్లాడుతూ అన్నివర్గాల, అన్ని వయసుల పాలసీదారుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎల్ఐసి ఈ పాలసీని రూపొందించిందని పేర్కొన్నారు. ఈ పాలసీ ప్రవేశంతో భారతీయ బీమా రంగంలో సంచలనం నమోదు కానుందని ఆయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. తక్కువ కాలం ప్రీమియం చెల్లించి జీవితాంతం ఆర్థిక ప్రయోజనాలు పొందే అద్భుతమైన పాలసీయని, ప్రతి 1000 రూపాయలకి 40 రూపాయల గ్యారెంటీ అడిషన్స్ తో ఖచ్చితమైన ఆదాయాన్ని జీవితాంతం ఇవ్వగలిగిన ఏకైక పాలసీ భారతీయ భీమా రంగంలో మరొకటి లేదని తెలిపారు.కనిష్ట బీమా మొత్తం 5 లక్షలుగా ఉన్న ఈ పాలసీని మూడు నెలల పసికందు నుండి మొదలుకొని 65 సంవత్సరాల వయస్సు వరకు తీసుకోవచ్చని, ప్రీమియం మాత్రం 5 నుండి గరిష్టంగా 16 సంవత్సరాలు మాత్రమే చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ప్రీమియం చెల్లించిన తర్వాత సర్వైవల్ బెనిఫిట్స్ కింద ఆదాయ ప్రయోజనం ప్రతి సంవత్సరం భీమా




మొత్తంలో 10% పాలసీదారుడు జీవించి ఉన్నంతకాలం చెల్లించబడుతుందని ఇలాంటి ప్రయోజనం ఇంతవరకు లేదని తెలిపారు.ఉదాహరణకి ఒక 25 సంవత్సరాల వ్యక్తి 12 సంవత్సరాల కాలంలో కేవలం 10 లక్షలు ప్రీమియం చెల్లించి తనకు 38 సంవత్సరాల వయసు నుండి ప్రతి సంవత్సరం ఒక లక్ష చొప్పున అతను జీవించు ఉన్నంత కాలం లాభాన్ని స్వీకరించవచ్చు. ప్రతి సంవత్సరం ఈ లక్ష రూపాయల మొత్తాన్ని తీసుకోకుండా వాయిదా వేస్తే దానిమీద 5.5 శాతం చక్రవడ్డీతో కలిపి 100 సంవత్సరాల చివరి నాటికి సుమారు 2 కోట్ల 60 లక్షల సొమ్ము చెల్లించబడుతుంది అంటే ఈ పాలసీలో ఉన్న ఆర్థిక ప్రయోజనం ఎంత అద్భుతంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.వడ్డీతో కలిపి జమ అయిన మొత్తములో గరిష్టంగా 75% తీసుకొన వచ్చును. ఆ రోజు నుండి మిగిలిన మొత్తము పై 5.5% చక్రవడ్డీ కొనసాగుతుందనీ తెలిపారు.యాక్సిడెంట్ బెనిఫిట్ సౌకర్యము ఉందని తెలిపారు. పాలసీ కాల పరిమితిలో లోన్ సౌకర్యం కలదనీ, పాలసీ కాలపరిమితి తరువాత, అనగా రెగ్యులర్ ఆదాయము మొదలైన తరువాత కూడా లోన్ సదుపాయం కలదని తెలిపారు. ఇతర వివరాలకు సమీప ఎల్ఐసి కార్యాలయాన్ని కానీ ఏజెంట్ను కానీ వికాసాధికారినీ కానీ సంప్రదించాల్సిందిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ఎంఆర్కె శ్రీనివాస్, సేల్స్ మేనేజర్ రాజేష్ ఖన్నా, వికాసాధికారుల సంఘం నాయకులు వాసుదేవ రెడ్డి, ఏజెంట్ల లియాఫి సంఘం నాయకులు రంగారావు లతో పాటు అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




# నేడు వేతనంతో కూడిన సెలవు మంజూరు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ప్రతి వాణిజ్య సంస్థ, దుకాణం, వ్యాపార సంస్థలలో పనిచేసే కార్మికులకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ శామ్యూల్ జాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలోని దుకాణ, వాణిజ్యసంస్థల యజమానులకు, వ్యాపారసంస్థల యజమానులు గురువారం రోజున తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సాధారణ ఎన్నికల సందర్భంగా తమ దుకాణ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పని చేయుచున్న కార్మికులకు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా వేతనం తో కూడిన సెలవు మంజూరు చేయాలని అన్నారు. తెలంగాణ షాప్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 1988 చట్ట ప్రకారము యజమానులు తప్పనిసరిగా మూసివేసి కార్మికులకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయని శామ్యూల్ జాన్ పేర్కొన్నారు.

# డిసెంబర్ 1న స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు

**-కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు డిసెంబర్ 1న స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేస్తున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 29, 30న ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు డిసెంబర్ 1న స్పెషల్ క్యాజువల్ లీవ్ ప్రకటిస్తున్నామని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పాఠశాల, ఇంటర్మీడియట్, కళాశాల విద్య, టెక్నికల్ విద్యాశాఖ , రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ పబ్లిక్ సెక్టార్ యూనిట్లలో పనిచేసే ఉద్యోగులకు ఈ స్పెషల్ క్యాజువల్ లీవ్ అమలవుతోందని కలెక్టర్ పేర్కొన్నారు.

# క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఎస్పీ

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మండేపల్లి, ఇందిరమ్మ కాలనీ, సారంపల్లి,తంగళ్ళపల్లి గ్రామాల్లో ఉన్న క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఎలాంటి అవంచనియా సంఘటలు జరగకుండా తీసుకోవాలసిన భద్రత చర్యల మీద పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



### Format C-1
### Declaration about criminal cases

(As per the judgment dated 25 th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors.Vs.Union of India & Anr.)

Name and address of candidate : **GANGULA KAMALAKAR**
H: No 3-1-227,
CHRISTIAN COLONY
KARIMNAGAR

Name of political party : **BHARAT RASHTRA SAMITHI**

Name of Election : ELECTIONS TO THE LEGISLATIVE ASSEMBLY OF TELANGANA STATE

Name of Constituency : **26-KARIMNAGAR CONSTITUANCY**

**I GANGULA KAMALAKAR** (name of candidate), a candidate for the above mentioned election,declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal cases**

| S.No | Name of Court | Case No. and Date | Status of case (s) | Section (s) of Acts concerned and brief Description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | | 299/2013 PS,Saifabad, Hyd | Preventive Arrest by Police | 151.Cr.P.C Raising Slogan against Govt of A.P |
| 2 | | 686/2011 PS,Saifabad, Hyd | Preventive Arrest by Police | 151.Cr.P.C Obstructing free flow of traffic and squatting on the Road |
| 3 | | 365/2011 PS,Saifabad, Hyd | Preventive Arrest by Police | 151.Cr.P.C Obstructing free flow of traffic and squatting on the Road |
| 4 | | 130/2011 PS,Saifabad, Hyd | Preventive Arrest by Police | 151.Cr.P.C Obstructing free flow of traffic and squatting on the Road |
| 5 | | 789/2011 PS,Saifabad, Hyd | Preventive Arrest by Police | 151.Cr.P.C Obstructing free flow of traffic and squatting on the Road |
| 6 | Addl.Judicial Magistrate First Class at Karimnagar | Crime No. 429/2018 PS SHO 2 town Karimnagar In this case charge sheet not filed | | U/Sec. 188 IPC for conducting ground breaking ceremony for laying cc road after election notification |
| 7 | Addl.Judicial Magistrate First Class at Karimnagar | Crime No. 415/2018 PS SHO 1 town Karimnagar In this case charge sheet not filed | | U/Sec. 341,188 IPC for holding public meeting without obtaining permission The nature of offence is wrongful restraint and disobedience to order promulgated by public servant |
| 8 | Hon'ble High Court of T.S | W.P.No. 26564/2023 | -NA- | -NA- |
| 9 | Judicial Magistrate First Class at Dharmabad of Maharashtra State | OMCA NO 27/2013 Case is Pending for Trial | | Obstructing the public servant from discharging his duties, assaulting, causing insult and criminal intimidation with common intention. |

**(B) Details about cases of conviction for criminal offences**

| S.No | Name of Court & Dates (s) of Order (S) | Description of Office (s) & Punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| 1 | Hon'ble Special Session Judge for the Trial of Cases against Elected MP's, MLA's at Hyderabad. In CC.No.23/2018. & 07th April 2021 | U/Sec.145(b) & 147 of Railways Act for trespassing into railway premises & Sentenced to pay fine of Rs.100/- and Rs.500/- for the above offences. | -NA- |

In the case of election to Council of States of election to Legislative Council by MLAs. mention the election concerned in place of name of constituency.

**Sd/- GANGULA KAMALAKAR**
**MLA CONTESTING CANDIDATE**
**KARIMNAGAR-26**

పోలింగ్ కేంద్రాల వద్ద వృద్దులు,
# వికలాంగులకు సేవలను అందించాలి
## - జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పోలింగ్ రోజున ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చే వికలాంగుల, వృద్దులకు అవసరమైన సేవలను అందించాలని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి తెలిపారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దివ్యాంగులు, వయోవృద్దులకు పోలింగ్ రోజున కల్పించాల్సిన సేవలపై జిల్లా ఎన్నికల అధికారి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ, పోలింగ్ రోజున తమ ఓటుహాక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చే దివ్యాంగుల, వయోవృద్దుల కొరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక ఎన్ ఎస్ ఎస్ వాలంటరీనిలను సహాయకులుగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 743 వాలంటీర్లు అందులో 488 ఎస్ ఎస్ ఎస్ వాలంటీర్లు 247 అంగన్ వాడి ఆయాలను 651 పోలింగ్ లోకేషన్ లలో వీరి సేవలను అందిస్తారని తెలిపారు. దివ్యాంగులకు, వయోవృద్ద కొరకు ఉచితరవాణ సదుపాయాన్ని కల్పించడం జరిగిందని, వాహనాల ద్వారా పోలింగ్ కేంద్రాలకు చేరుకునే వికలాంగులు, వృద్దులను ప్రత్యేక క్యూలో వీల్ చైర్ ద్వారా పోలింగ్ కేంద్రంలోకి తీసుకువెళ్లాలని సూచించారు. పొలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలను చూసుకోవాలని, బిఎల్ఓ లు ఎన్ ఎస్ ఎస్ వాలంటరీలకు సహాకరించాలని తెలిపారు. ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లకు టీ షర్ట్ అందించి. వాలంటీర్లుగా సేవలను అందించడానికి వచ్చిన వారిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ సరస్వతి, అడిషనల్ డిఆర్డిఓ సంద్యారాణి, ఎగ్జిక్యూటివ్ అధికారి రాజేశ్వరి, సిడిపిఓలు అరవింద, ఉమరాణి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి పూజ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి విధుల పట్ల అవగాహన

## -కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

హుజురాబాద్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ఎన్నికల విధుల కోసం కేటాయించబడిన సిబ్బందితో, నిర్వహించవలసిన విధుల గురించి బుధవారం నాడు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఐ.పి.ఎస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు.ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ రోజు చాలా కీలకమన్నారు. సిబ్బందికి కేటాయించబడ్డ విధులను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పోలింగ్ ప్రారంభమయ్యే సమయం కంటే ఒక గంట ముందుగానే విధులకు సిద్ధంగా ఉండాలన్నారు. పోలింగ్ బూత్ వద్ద ఇతర శాఖల సిబ్బందితో సమన్వయంగా విధులు నిర్వర్తించాలన్నారు. పోలింగ్ బూత్ వద్ద విధుల్లో ఉండే సిబ్బంది సంబంధిత రూట్ ఆఫీసర్,



స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారుల యొక్క ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే ఏదైనా సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారాన్ని అందించాలన్నారు. స్థానిక ప్రజలు, ఓటర్లతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలి అన్నారు. పోలీసు సిబ్బంది ప్రవర్తనతో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. పోలింగ్ బూత్ లోకి అనుమతి లేని పరికరాలు, వస్తువులను ఓటర్లు పోలింగ్ బూత్ లోనికి తీసుకెళ్లకుండా చూడాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగే విధంగా విధులు నిర్వహించాలన్నారు.

# ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ..

**సూర్య,కరీంనగర్ రూరల్**

కరీంనగర్ అదర్శనగర్ శివాలయం వీధిలో అదర్శనగర్ కి చెందిన తోట సత్యనారాయణ (సత్యం) గురుస్వామి 29వ శబరిమల యాత్ర సందర్భంగా గురు స్వామి ఇంటి వద్ద బుధవారం మధ్యాహ్నం అయ్యప్ప మహపడిపూజ మహెూత్సవం,(మహాభిక్ష) అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.గుండ రాధకిషన్ గురుస్వామి.సిద్ద రాంమూర్తి గురుస్వామి ఆధ్వర్యంలో మహాపడి పూజ మహెూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.





స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో అదర్శనగర్ మార్మోగింది. ఈ మహపడిపూజ మహెూత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో చంద్రకాంత్ గురుస్వామి,శ్రీనివాస్ గురుస్వామి,రమేష్ గదస్వామి,స్వాములు జయపాల్ రెడ్డి ,నాగరాజు,శ్రీనివాస్, భక్తులు శివసాయి,ఈ. శ్రీనివాస్, కోటేశ్వర్, రమేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి నుండి సరికొత్త సంచలన పాలసీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సరికొత్త సంచలన పాలసీ జీవన్ఉత్సవ్ని ప్రారంభించింది. కరీంనగర్ డివిజనల్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎస్ వి ప్రసాదరావు పాలసీని ప్రారంభించి మాట్లాడుతూ అన్నివర్గాల, అన్ని వయసుల పాలసీదారుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎల్ఐసి ఈ పాలసీని రూపొందించిందని పేర్కొన్నారు. ఈ పాలసీ ప్రవేశంతో భారతీయ బీమా రంగంలో సంచలనం నమోదు కానుందని ఆయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. తక్కువ కాలం ప్రీమియం చెల్లించి జీవితాంతం ఆర్థిక ప్రయోజనాలు పొందే అద్భుతమైన పాలసీయని, ప్రతి 1000 రూపాయలకి 40 రూపాయల గ్యారెంటీ అడిషన్స్ తో ఖచ్చితమైన ఆదాయాన్ని జీవితాంతం ఇవ్వగలిగిన ఏకైక పాలసీ భారతీయ భీమా రంగంలో మరొకటి లేదని తెలిపారు.కనిష్ట బీమా మొత్తం 5 లక్షలుగా ఉన్న ఈ పాలసీని మూడు నెలల పసికందు నుండి మొదలుకొని 65 సంవత్సరాల వయస్సు వరకు తీసుకోవచ్చుని, ప్రీమియం మాత్రం 5 నుండి గరిష్టంగా 16 సంవత్సరాలు మాత్రమే చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ప్రీమియం చెల్లించిన తర్వాత సర్వైవల్ బెనిఫిట్స్ కింద ఆదాయ ప్రయోజనం ప్రతి సంవత్సరం భీమా మొత్తంలో 10% పాలసీదారుడు జీవించి ఉన్నంతకాలం చెల్లించబడుతుందని ఇలాంటి ప్రయోజనం ఇంతవరకు లేదని తెలిపారు.ఉదాహరణకి ఒక 25 సంవత్సరాల వ్యక్తి 12 సంవత్సరాల కాలంలో కేవలం 10 లక్షలు ప్రీమియం చెల్లించి తనకు 38 సంవత్సరాల వయసు నుండి ప్రతి సంవత్సరం ఒక లక్ష చొప్పున అతను జీవించు ఉన్నంత కాలం లాభాన్ని స్వీకరించవచ్చు. ప్రతి సంవత్సరం ఈ లక్ష రూపాయల మొత్తాన్ని తీసుకోకుండా వాయిదా వేస్తే దానిమీద 5.5 శాతం చక్రవడ్డీతో కలిపి 100 సంవత్సరాల చివరి నాటికి సుమారు 2 కోట్ల 60 లక్షల సొమ్ము చెల్లించబడుతుంది అంటే ఈ పాలసీలో ఉన్న ఆర్థిక ప్రయోజనం ఎంత అద్భుతంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.వడ్డీతో కలిపి జమ అయిన మొత్తములో గరిష్టంగా 75% తీసుకొన వచ్చును. ఆ రోజు నుండి మిగిలిన మొత్తము పై 5.5% చక్రవడ్డీ కొనసాగుతుందనీ తెలిపారు.యాక్సిడెంట్ బెనిఫిట్ సౌకర్యము ఉందని తెలిపారు. పాలసీ కాల పరిమితిలో లోన్ సౌకర్యం కలదనీ, పాలసీ కాలపరిమితి తరువాత, అనగా రెగ్యులర్ ఆదాయము మొదలైన తరువాత కూడా లోన్ సదుపాయం కలదని తెలిపారు. ఇతర వివరాలకు సమీప ఎల్ఐసి కార్యాలయాన్ని కానీ ఏజెంట్ను కానీ వికాసాధికారినీ కానీ సంప్రదించాల్సిందిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ఎంఆర్కె శ్రీనివాస్, సేల్స్ మేనేజర్ రాజేష్ ఖన్నా, వికాసాధికారుల సంఘం నాయకులు వాసుదేవ రెడ్డి, ఏజెంట్ల లియాఫి సంఘం నాయకులు రంగారావు లతో పాటు అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




# మన ఓటే మార్పుకు పునాది

## - జె వి వి రాష్ట్ర కార్యదర్శి సంపతి రమేష్

**సూర్య బోయిన్ పల్లి**



రాష్ట్ర వ్యాప్తంగా నేడు జరిగే శాసన సభ ఎన్నికల ఓటింగ్ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి సంపతి రమేష్ ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు. సార్వత్రిక వయోజన ఓటు హక్కును భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయుడికి కల్పించడం మనందరికీ గర్వకారణం అన్నారు."ఒక ఓటు ఒక విలువ" సూత్రం ద్వారా ప్రజానిధులను ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం సామాన్యులకే ఇచ్చింది. దేశంలో ప్రజల ఎదుర్కొంటున్న పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత ,అనారోగ్యం వంటి సామాజిక సమస్యలు పూర్తిగా తొలగి, నాణ్యమైన విద్య, వైద్యం వంటికి అందరికి అందుబాటులో రావాలి. దీనికై సమర్థవంతమైన నాయకులు అవసరం అని తెలిపారు. రాష్టంలో సంక్షేమం, అభివృద్ధి అనేది ప్రజలు కట్టే పన్నుల డబ్బుల ద్వారా జరుగుతుంది. ఇవీ సక్రమంగా ఖర్చు జరగాలంటే మంచి ప్రజాపతినిధిని ఎన్నుకోవాలి. ప్రజలు ఓటేసే ముందు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా విచక్షణతో ఆలోచించి ఓటు వేయాలి. ఎన్నికలు ప్రతీ ఐదేళ్లకోసారి వస్తుంటాయి. ఈ సమయంలో శీఘ్రగతి మార్పుకు మన ఓటే పునాది. ప్రజాస్వామ్యంలో ఓటు మన తలరాతను మారుస్తుంది. మన భవిష్యత్తును నిర్ణయిస్తుందనేది ప్రతి ఒక్కరు గుర్తెరిగి ఓటెయ్యాలని పిలుపు నిచ్చారు.

# ఆదర్శ పోలింగ్ కేంద్రంగా వెంకట్రావుపల్లి ఎంపిక

**సూర్య బోయిన్ పల్లి**



నియోజకవర్గం లోని బోయినపల్లి మండలం వెంకట్రావు పల్లి గ్రామ ఆదర్శ పోలింగ్ కేంద్రంగా ఎంపిక చేసినట్టు కార్యదర్శి షబానా తెలిపారు. వెంకట్రావుపల్లి గ్రామ%శీ% ఆదర్శ పోలింగ్ కేంద్రం గా ఎంపిక అయినందున గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

## - ఎంపీడీవో శ్రీనివాస్

**సూర్య, వీణవంక**

రేపు జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు పాల్గొని వారి వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ వీణవంక మండలంలో 26 గ్రామాలలో మొత్తం 55 పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేశామని అలాగే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒక వినోత్న ఆకారంగా పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. వీణవంక మోడల్ పోలింగ్ బూత్ గా, నర్సింగాపూర్ గ్రామంలో మహిళలకు ప్రత్యేకంగా పోలింగ్ బూత్ ను, అలాగే బేతిగల్ గ్రామంలో గ్రీన్ పోలింగ్ బూత్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

# మంచి మెజార్టీతో నాలుగోసారి విజయం సాధించబోతున్నాను

## - మంత్రి గంగుల కమలాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మంచి మెజార్టీతో నాలుగోసారి విజయం సాధించబోతున్నానని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలోనే తొలిసారిగా మేము మూడో సారి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నాం అని అన్నారు. కరీంనగర్‌లో బండి సంజయ్ అకృత్యా లతో ప్రజలు విసిగి వేసారి పోయారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అని బండి సంజయ్ ని ఎంపీగా గెలిపిస్తే కరీంనగర్‌కి నిరాశే మిగిలింది .ధర్మం కోసం అని దేవుడి పేరు చెప్పే బండి సంజయ్ ఒక్క గుడికి పైసా ఇవ్వలేదు.. మేము వెంకటే శ్వర స్వామి గుడి, ఇస్కాన్ కడుతుంటే బండి సాయం ఏది...? అని ప్రశ్నించారు. ఎంపీగా బండి సంజయ్ ఘోరంగా విఫలం అయ్యారు... అందుకే మూడోసారి ఓడిపోతు న్నారనీ అన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధ నలను ఉల్లంఘించి బీజేపీ వాళ్లు డబ్బులు మద్యం పంపిణీ చేస్తున్నారు .బండి సంజయ్ కొత్తపల్లిలో చాలా దారుణంగా వ్యవహరిం చాడు.. పార్లమెంటు సభ్యుడి స్థాయిలో హుందాగా వుండాల్సిన వారు అలా చేయడం ఏంటి ?బండి సంజయ్ డబ్బులు మద్యం పంపిణీ చేయలేదని భాగ్యలక్ష్మి టెంపుల్ లో ప్రమాణం చేస్తారా..? అని ప్రశ్నించారు. కొత్తపల్లిలో డబ్బులు పంపిణీ చేస్తుంటే మా వాళ్ళు పట్టుకున్నారు.. డబ్బులు పంచుతూ బండి సంజయ్ అడ్డంగా దొరికిపోయి అడ్డు కున్న మా కార్యకర్తలు డబ్బులు పంచుతు న్నారని గొడవ చేశారనీ అన్నారు.బండి సంజ య్ డబ్బులు పంచారని సీసీ ఫుటేజీలో చాలా క్లియర్ గా కనిపించింది.ఇంట్లో ఉన్న మా కార్యక ర్తపై స్వయంగా దాడులు చేసాడనీ అన్నారు.మేము డబ్బులు పంచుతున్నారని ఆరోపిస్తున్న సంజయ్ మొదట పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదు..?ఒక ఎంపీ వి.. గుండాలను తీసుకుపోయి దాడులు చేస్తావా అని ప్రశ్నించారు.ఇంట్లో ఉన్న కార్యకర్తను కొట్టి బూతులు తిడతావ? ఇదేనా దేశం కోసం ధర్మం కోసం అంటే...బండి సంజయ్ చూపెట్టిన ఓటర్ లిస్ట్ వారి కార్ లోనే దొరికింది... మా మీద బురద చల్లుతున్నాడు అని అన్నారు.సంజయ్ నువ్వు మరోసారి విజయవంతంగా ఓడిపో తున్నావు... ఓడిపో తావు. చట్టాన్ని చేతిలోకి తీసుకుని దాడులు చేస్తున్న నువ్వు ఎమ్మెల్యే అయితే కరీంనగర్ బతకదు అని ప్రజలే అనుకుం టున్నారు అని అన్నారు.లక్ష సెల్ ఫోన్లు అని ప్రచారం చేసిన సంజయ్ అవి ఎక్కడ ఉన్నాయి...నిజంగా మేము పంచినట్లయితే ఒక్కటైనా చుపించాలిగా ?సీఎంఓ నుంచి అధికారులు వచ్చి డబ్బులు ఎందుకు పంచుతారు. మళ్ళీ నీ బూటకపు మాటలు నమ్మే స్థితిలో కరీంనగర్ ప్రజలు లేరనీ అన్నారు.

# జిల్లాలో పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం

## - కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లాలో పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జిల్లాలోని 4 నియోజకవర్గాలు కరీంనగర్, చొప్పదండి, మానకొండూరు, హుజురాబాద్‌లలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 4 నియోజకవర్గాలలో జరుగు అసెంబ్లీ సాధారణ ఎన్నికల నిర్వహణ పై తీసుకోవలసిన చర్యలు, జాగ్రత్తలపై సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలు, ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు.పంపిణీ కేంద్రాల ద్వారా ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది అధికారులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రతిక్షణం అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్, చొప్పదండి, మానకొండూర్, హుజరాబాద్ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు మహేశ్వర్, ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, రాజుఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి



**సూర్య హుజురాబాద్,**

ఎన్నికల నిర్వహణ పట్ల పోలీసు లు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి అన్నారు బుధవారం హుజురాబాద్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ఎన్నికల విధుల కోసం కేటాయించబడిన సిబ్బందితో, నిర్వహించవలసిన విధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధుల పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు.ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ రోజు చాలా కీలకమన్నారు. సిబ్బందికి కేటాయించబడ్డ విధులను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పోలింగ్ ప్రారంభమయ్యే సమయం కంటే ఒక గంట ముందుగానే విధులకు సిద్ధంగా ఉండాలన్నారు. పోలింగ్ బూత్ వద్ద ఇతర శాఖల సిబ్బందితో సమన్వయంగా విధులు నిర్వర్తించాలన్నారు. పోలింగ్ బూత్ వద్ద విధుల్లో ఉండే సిబ్బంది సంబంధిత రూట్ ఆఫీసర్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారుల యొక్క ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే ఏదైనా సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారాన్ని అందించాలన్నారు. స్థానిక ప్రజలు, ఓటర్లతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలి అన్నారు. పోలీసు సిబ్బంది ప్రవర్తనతో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. పోలింగ్ బూత్ లోకి అనుమతి లేని పరికరాలు, వస్తువులను ఓటర్లు పోలింగ్ బూత్ లోనికి తీసుకెళ్లకుండా చూడాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగే విధంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ ఏసిపి లక్కిరెడ్డి జీవన్ రెడ్డి పట్టణ సీఐ బొల్లం రమేష్ రూరల్ సీఐ సంతోష్ కుమార్ డివిజన్లోని పలువురు ఎస్సైలు పోలీసులు పాల్గొన్నారు

# ఎన్నికల నిబంధనల మేరకు పారదర్శకంగా ఎన్నికల పోలింగ్ చేపట్టాలి

## - సాధారణ పరిశీలకులు డాక్టర్ జగదీష్ సౌన్ కర్

## -ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలన

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

బుధవారం సిరిసిల్ల నియోజకవర్గం కు సంబంధించి సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో , వేములవాడ నియోజక వర్గం కు సంబంధించి వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలను సాధారణ పరిశీలకులు డాక్టర్ జగదీష్ సౌన్ కర్, ఎన్నికల పోలీస్ పరిశీలకులు వినిత సాహు, ఎన్నికల వ్యయ పరిశీలకులు జి. మణిగండసామి లు పరిశీలించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ ను నిర్వహించాలనీ ఆదేశించారు. ఉదయం 05.00 గంటలకే మాక్ పోలింగ్ చేపట్టాలని,ఉదయం 07.00 గంటలకు వాస్తవ పోలింగ్ ప్రారంభించాలని చెప్పారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని నివేదించాలనీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈవిఎంలకు ఏమైనా



సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైనా, ఏమైనా సెక్టార్ అధికారులు, రిటర్నింగ్ అధికారులకు నివేదించాలని చెప్పారు. పోలింగ్ ముగిసిన అనంతరం నిబంధన ల మేరకు సీల్ వేసి రిసెప్షన్ కేంద్రాలలో అప్పగించాలనీ కోరారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు ఆనంద్ కుమార్, మధు సూదన్ తదితరులు పాల్గొన్నారు.

### - సజావుగా ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియ

ఎన్నికల సామాగ్రి పంపిణీ కి పగడ్బందీ ఏర్పాట్లు చేయడంతో బుధవారం పంపిణీ ప్రక్రియ సజావుగా జరిగింది. నియోజవర్గాల కేంద్రంలోని పంపిణీ కేంద్రం నుండి ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ పి ఓ లు తమ పోలింగ్ కేంద్రానికి సంబంధించిన ఎన్నికల సామాగ్రి తీసుకొని ప్రత్యేకించిన వాహనంలో పోలింగ్ కేంద్రాల కు బయలు దేరారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పర్యవేక్షించారు.





